# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శనివారం 05-07-2025 పేజీలు : 9





## సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చి పాలేరుకు నీరు తరలించడం దుర్మార్గపు చర్య

**- కాంగ్రెస్ ఆరు హామీలు 420 డ్రామాలు..!**

**-మాజీ శాసనసభ్యులు భానోత్ హరిప్రియ నాయక్**

బయ్యారం, జులై 4. ప్రజాజ్యోతి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీతారామ ప్రాజెక్టుకు నుండి ఇల్లందు నియోజకవర్గానికి నీరు అందించేందుకు డిపిఆర్ తయారుచేసి 3200 కోట్లు నిధులు కేటాయించి ఉన్నామని దాన్ని పరిగణలోకి తీసుకోకుండా డిజైన్ మార్చి పాలేరుకు నీరు తరలించడంపై ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై మండిపడ్డారు.

మిగతా 9లో...



# నామినేటెడ్ పోస్టులపై ఆశలు

వరంగల్, జులై 4 :

ఏడాది కాలంగా భర్తీ కాకుండా ఉన్న నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకేతాలు ఇవ్వడంతో పార్టీ నాయకుల్లో ఆశలు రేకెత్తుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ కార్పొరేషన్లకు సంబంధించి కొన్ని పోస్టులను మాత్రమే భర్తీ చేయగా, మిగతా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆ పోస్టులు ఎప్పుడు భర్తీ చేస్తారా అని అనేక మంది నాయకులు ఎదురు చూస్తున్నారు. వాటితోపాటు పార్టీ పదవులు కూడా ఆశిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో కొందరికే నామినేటెడ్ పదవులు దక్కాయి. రాష్ట్రంలో ఇంకా కొన్ని కార్పొరేషన్ పదవులు ఖాళీగా ఉండడంతో ఆ పదవులపై జిల్లాకు చెందిన పలువురు నాయకులు ఆశలు పెట్టుకున్నారు. టీపీసీసీ కార్యవర్గ నియామకం పూర్తి కావడంతో అన్ని జిల్లాల్లో డీసీసీ అధ్యక్షులను నియమించేందుకు పార్టీ కసరత్తు చేస్తున్నది.అయితే ఈ పదవిపై పలువురు నాయకులు ఆశలు పెంచుకుకున్నారు. అయితే ఈ కమిటీలను స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయిన తర్వాత నియమిస్తారా అనే విషయమై పార్టీ నాయకుల్లో చర్చ జరుగుతున్నది. స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే నామినేటెడ్, డీసీసీ అధ్యక్షులను, మార్కెట్ కమిటీ పాలక వర్గాలను, దేవాలయ కమిటీ చైర్మన్లను నియమించే అవకాశలు కనబడుతున్నాయి.

## ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడికి న్యాయం

**-కోయ్యడ శ్రీనివాస్**



5 లో..



## దమ్ముంటే కాస్కో.. సికావత్తు

**పట్టుకుంటే వదిలేస్తే ఇసుక దందా**

- పుష్ప సినిమా తరహాలో ఇసుక దందా కొనసాగిస్తున్న అక్రమార్కులు..
- గోపాలుడి ఫ్లూట్ వాయిస్‌కు నిమగ్ధులైన అధికారులు, రాజకీయ నాయకులు..
- పట్టించుకునే వారే లేరా..? రాజకీయ నాయకుల అండదండలతో దందా.!
- ఒక్కో ట్రాక్టర్ కు రెండు వేలు నెలవారీ మాములు...
- చూసి చూడనట్టు ప్రభుత్వ అధికారులు... వారి కనుసన్నుల్లోనే అంత..
- "గోపాలుడి" చేతిలో అందరూ కీలుబొమ్మళ్ళే...
- అందరు కలిసి విలేకరులపై విశ్వ ప్రతాపమా...?
- సీఎంఓ అధికారుల దృష్టికి పర్వతగిరి ఇసుక దందా వ్యవహారం...

మిగతా 7లో...

## లంబాడా భాష మాట్లాడే ఎంపీలు ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలి

**-నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ధరవత్ సాంబ నాయక్**

**సంగెం,జూలై04(ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న లంబాడి భాష మాట్లాడే ఎంపీలు ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ధారావత్ సాంబ నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ఎంపీలు ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని ఆయన అన్నారు.లంబాడి భాష ఆరె భాష ఎరుకలి భాష కేరళ సింగమలై భాష కావాలని దేశంలో ఉన్న రాష్ట్రాలలో కార్యకర్తలు నాయకులు గ్రామాలలో ఉన్న ప్రజలు భాషా లిపి రైటర్ సాంబా నాయక్ ను కోరారని తెలిపారు.అదేవిధంగా ఎవరైత్తే ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా రాజీనామా చేసి మళ్ళీ ఎలక్షన్లలో నిలబడితే లంబాడి భాష మాట్లాడే వారు అధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆయన తెలిపారు.అదేవిధంగా గ్రామాలలో ఉన్న లంబాడీ భాష ఎరుకలి బాషా అరేబాషా మాట్లాడే ప్రజలు వారి వారి స్థానాలలో వారినే నిలబెట్టి గెలిపించటంలో నాయక్ పార్టీ ముందుంటదని తెలిపారు.

## రెండు లారీలు ఢీ..ముగ్గురుసజీవ దహనం

**మరిపెడ,జూలై04(ప్రజాజ్యోతి):** పొట్టకూటి కోసం లారీలు నడిపి జీవనంసాగిస్తున్న ముగ్గురుడ్రైవర్లు సజీవ దహనమైన ఘటన మరిపెడ మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం విజయవాడ నుంచి చేపల దానతో గుజరాత్ వెళుతున్న లారీ,కరీంనగర్ నుంచి మచిలీపట్నం గ్రానైట్ తరలిస్తున్న లారీ శు





క్రవారం తెల్లవారుజామున ఎల్లంపేట స్టేజి శివారు ఎదురెదురుగా ఢీ కొన్నాయి.దీంతో ఒక్కసారిగా చెలరేగిన మంటల్లో ముగ్గురు డ్రైవర్లుసజీవ దహనం అయ్యారు. గుజరాత్ వెళుతున్న లారీ డ్రైవర్లు సర్వన్ రామ్(23),బర్కత్ ఖాన్ (23) వర్ధన్నపేట కు చెందిన బానోతు గణేష్ సజీవ దహనమయ్యారు.సమాచారం అందుకున్న మరిపెడ మహబూబాబాద్ ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. రెండు లారీల క్యాబిన్లు పూర్తిగా కాలి బూడిద అయ్యాయి.మరిపెడ సీఐ రాజ్ కుమార్ సిబ్బందితో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ సంఘటనతో ఒక్కసారిగా పరిసర ప్రాంతాలు ఆందోళనకు గురయ్యారు.

## ఘనంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు

**రాయపర్తి జూలై 4 (ప్రజాజ్యోతి:** రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో శుక్రవారం మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ యూత్ ఉప అధ్యక్షుడు గుబ



అశోక్ మాట్లాడుతూ నిస్వార్థ నాయకుడు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వృద్ధులకు, ప్రయాణికులకు మిఠాయిలు, పండ్లు,బిర్యానీ ప్యాకెట్స్, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్వార్థ ప్రజా సేవకు నిలువెత్తు నిదర్శనం ఎర్రబెల్లి దయాకర్ రావు అని కొనియాడారు. ఆయన చేసిన అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తను ఆదుకోవడం ఎర్రబెల్లి నైజం అని తెలిపారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, పార్టీ యూత్ నాయకులు చెడుపాక కుమార్, ఆశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, మండల శ్రీధర్, సుమన్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడా భాష మాట్లాడే ఎంపీలు ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలి



**సంగెం,జూలై04(ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న లంబాడి భాష మాట్లాడే ఎంపీలు ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ధారావత్ సాంబ నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ఎంపీలు ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని ఆయన అన్నారు.లంబాడి భాష ఆరె భాష ఎరుకలి భాష కేరళ సింగమలై భాష కావాలని దేశంలో ఉన్న రాష్ట్రాలలో కార్యకర్తలు నాయకులు గ్రామాలలో ఉన్న ప్రజలు భాషా లిపి రైటర్ సాంబా నాయక్ ను కోరారని తెలిపారు.అదేవిధంగా ఎవరైత్తే ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా రాజీనామా చేసి మళ్ళీ ఎలక్షన్లలో నిలబడితే లంబాడి భాష మాట్లాడే వారు అధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆయన తెలిపారు.అదేవిధంగా గ్రామాలలో ఉన్న లంబాడీ భాష ఎరుకలి బాషా అరేబాషా మాట్లాడే ప్రజలు వారి వారి స్థానాలలో వారినే నిలబెట్టి గెలిపించటంలో నాయక్ పార్టీ ముందుంటదని తెలిపారు.

## సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి

**రఘునాథపల్లి, జూలై 4 ( ప్రజాజ్యోతి):**

రఘునాథపల్లి మండల సిపిఎం ఆఫీస్ ముందు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతిని సిపిఎం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాపర్తి రాజు పాల్గొని మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన భూస్వాముల అణిచివేత, అరాచకాలు. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా రైతులు, కూలీలు,పేదలు చేసిన ఒక చారిత్రక తిరుగుబాటు తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటం. దొడ్డి కొమురయ్య ఒక సాధారణ గొర్రెల కాపరి కుటుంబంలో జన్మించిన యువకుడని నిజాం పాలనలో భూస్వాములు దొరలు రైతులను కూలీలను దోపిడీ చేస్తూ వెట్టిచాకిరి అన్యాయమైన పన్నులతో అణిచివేస్తూన సందర్భంలో ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో రైతులు కమ్యూనిస్టు నాయకులు అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారనీ విసునూరు రామచంద్ర రెడ్డి తల్లి జానకమ్మ కోసం రైతులను వెట్టిచాకిరి కోసం వృత్తిదారులను చిత్రహింసలను తట్టుకోలేక 1946 జూలై 4న శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేపట్టారని. సమ్మె డిమాండ్ల నినాదాలతో కదులుతున్న ర్యాలీ గడి ముందుకు రాగానే దేశ్ముకు రామచంద్రారెడ్డి గుండాలు గడి గోడల పై నుండి కాల్పులు జరిపి గుండాల తుపాకీ గుళ్ళకు ఎదురొడ్డి కొమురయ్య నేలకొరిగాడని కొమురయ్య పోరాటం కేవలం భూమికోసం మాత్రమే కాదని



సామాజిక సమానత్వం.వెట్టిచాకిరి నిర్మూలన కోసం కులవర్గ వివక్షాలు సామాజిక అసమానతలు కొనసాగుతున్నాయని మతోన్మాదం పడగవిప్పి బుసలు కొడుతుందని. దళితులు. ఆదివాసులు. మైనార్టీలు.మహిళలు ఇతర అణగారిన తరగతులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాటాల హక్కుల కోసం కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, మండల కమిటీ సభ్యులు పొదల నాగరాజు, కడారి ఐలయ్య, కాసాని పుల్లయ్య, నామాల యాదగిరి, పొదల లవ కుమార్, గోపగోని వెంకటేశ్వర్లు, వెంకటయ్య, నరసింహులు, మరియు కాంగ్రెస్ నాయకులు రచ్చ సోమనాదం తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండ వీరన్న నగల పరిశీలన... మూడు లాకర్లను తెరిచిన అధికారులు





**భీమదేవరపల్లి ,జూలై 4 (ప్రజా జ్యోతి):**

తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం లో గల స్వామివారి ఆభరణాలను, కొత్తకొండ యూనియన్ బ్యాంకు లాకర్లో గల స్వామివారి ఆభరణాలను తనిఖీలు నిర్వహించారు గతంలో పనిచేసిన కార్యనిర్వాహణాధికారి, కారు లు పరిశీలించారు.హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి బయటపడింది. గతంలో దేవస్థానానికి సంబంధించి కొత్తకొండ యూనియన్ బ్యాంకులో ఉన్న మూడు లాకర్ల తాళం చేయిలు కార్య నిర్వహణ అధికారిని సులోచన పోగొట్టిన విషయం బహిర్గతమైంది. లాకర్ల తాళం చేయిల విషయమై గత కార్య నిర్వహణ అధికారికి ప్రస్తుత కార్యనిర్వాహణాధికారి కిషన్ రావు దేవాదాయ శాఖ అధికారులు నోటీసులు పంపించారు. దీంతో శుక్రవారం రాష్ట్ర దేవాదాయ శాఖ జువెలరీ వెరిఫికేషన్



అధికారిని అంజనీదేవి, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్, దేవాదాయ శాఖ వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ రామాల సునీత ఆధ్వర్యంలో గత కార్యనిర్వాహక అధికారిని సులోచన తోపాటు, వి వెంకన్న, రజిని కుమారి, మారుతి, ప్రస్తుత కార్య నిర్వహణ అధికారి కిషన్ రావు , సమక్షంలో బ్యాంకు మేనేజర్ పరమేశ్వర్ ఉద్యోగుల సమక్షంలో లాకర్లను తెరిచారు. లాకర్లలో ఉన్న బంగారు ఆభరణాలు వెండి వస్తువులనుదేవాలయానికి తీసుకెళ్లి సిబ్బందితో లెక్కించుతున్నారు. లాకర్లలో ఎంత బంగారం , వెండి లభ్యం అయిందో అధికారులు తెలుపలేదు. ఇక్కడ అధికారుల నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్లు కనబడుతుందని భక్తులు ఆవేదన చెందుతున్నారు. గత ఆరు సంవత్సరాలుగా బ్యాంకు లాకర్లలో ఉన్న బంగారు, వెండి వస్తువులను నేడు తనిఖీలు చేశారు. లాకర్లలో మొలుగుతున్న బంగారు వెండి వస్తువులను ఇకనైనా ప్రభుత్వ అధికారులు గుర్తించి నగదురూపమైన తయారు చేయాలని భక్తులు కోరుతున్నారు.

# జాతీయ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడి కి ఘన స్వాగతం పలికిన బందెల



**హసన్ పర్తి, జులై-04(ప్రజాజ్యోతి):** జాతీయ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజేంద్ర పాల్ గౌతమ్ ను టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంతో కలిసి హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో స్వాగతం పలికారు. హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో అఖిల భరత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సారథ్యంలో శుక్రవారం జరుగబోయే ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాజేంద్ర పాల్ గౌతమ్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా రాజేంద్ర పాల్ గౌతమ్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా గ్రామ శాఖ అధ్యక్షులతో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేరుగా ముఖాముఖి సమావేశం కానున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లి సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక ఎన్నికలలో అన్ని గ్రామాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందే విధంగా కృషి చేయాలన్నారు. ఎల్బీ స్టేడియంలో మల్లికార్జున ఖర్గే ఇచ్చే సందేశాన్ని ప్రతి గ్రామానికి, ప్రతి బూత్ స్థాయికి చేరవేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సూరపునేని నాగేశ్వర్ రావు, హైదరాబాద్ సిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజ్, ఉసిల్ల నర్సింగ రావు, దేవేందర్, కొండల్ రెడ్డి, అచ్యుత్ రమేష్ బాబు, బర్రె రాజ్ కుమార్, జెల్లపెల్లి నరేందర్, డబ్బేటి రమేష్, అర్షం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కృతజ్ఞతలు తెలియజేసిన అధ్యక్షులు అలిగిరెడ్డి



**భీమదేవరపల్లి, జూలై 4 (ప్రజా జ్యోతి):** ఇటీవల జరిగిన సహకార సంఘం ఎన్నికలలో తన ప్యానల్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గాను సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే, సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి. శుక్రవారం మండలంలోని మల్లారం గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నికైన అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి సహకార సంఘ రైతులతో మాట్లాడుతూ తన ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సంస్థ పదికాలాలపాటు నిలబడాలంటే రైతులు ఐక్యంగా ఉండాలని దానికి నిదర్శనమే నేటి ఎన్నికల ఏకగ్రీవం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు రైతులు చీకట్ల రాజయ్య, పోచంపల్లి రాజిరెడ్డి, ఓద్దుల సంపత్ కుమార్, పాత పెల్లి సంపత్, గూడెల్లి ధర్మేందర్ రెడ్డి, బర్రె రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్ లో పట్టు బడిన వ్యక్తి కి ఒక రోజు జైలు శిక్ష

**శాయంపేట జూలై 4 ప్రజా జ్యోతి:** డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష 1000 రూపాయల జరిమానా విధించిన మెజిస్ట్రేట్, ఎస్సై పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన కొలె మధుకర్ గత నెల 29 న పోలీసులకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో దొరికగా శుక్రవారం కోర్టు కానిస్టేబుల్ రతీష్ ఆ వ్యక్తిని పరకాల సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కొప్పుల శంకర్ ముందు హాజరు పరచగా ఒకరోజు జైలు శిక్ష 1000 రూపాయల జరిమానా విధించారన్నారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో దొరికిన 4 గురు వ్యక్తులకు 3100 రూపాయలనుజరిమాన విధించారని తెలిపారు.

# జాతీయ పోలీస్ డ్యూటీ మీట్‌లో పతకాలను సాధించాలి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**






**భీమదేవరపల్లి, జూలై 4( ప్రజా జ్యోతి)..** జోనల్ డ్యూటీ మీట్‌లో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు జాతీయ స్థాయిలో సత్తా చాటాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. గత మూడు రోజుల నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహిస్తున్న భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ శుక్రవారం ఘనంగా ముగిసాయి. మూడురోజుల నిర్వహించిన ఈ డ్యూటీ మీట్‌లో జోనల్ పరిధిలో వరంగల్, ఖమ్మం పోలీస్ కమిషనరేట్లతో పాటు, మహబుబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ప్రోపెషన్ ఫోటో, వీడియోగ్రాఫీల్లో విభాగాల్లో పోటీపడ్డారు. ఇందులో ప్రతిభ కనబరిచన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారుల చేతుల మీదుగా పతాకాలను అందజేసారు. ఇందులో వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగానికి 15 గోల్డ్ మెడల్స్ సహా మొత్తం31 పతకాలను సాధించారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం 19, మహబూబాబాద్ జిల్లాకు 17, ఖమ్మం 5పతకాలను సాధించారు. ఇందులో రాణించిన పోలీస్ అధికారులు త్వరలో వరంగల్ కమిషనరేట్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గోంటారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఇలాంటి డ్యూటీ మీట్ల ద్వారా వృత్తి నైపుణ్యాన్ని సాధించవచ్చని, కఠోర సాధన చేస్తే కేవలం వృత్తి నైపుణ్యంతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ కబరచవచ్చని. జోనల్ స్థాయిలో కబరిచిన ప్రతిభనే రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. విజయవంతంగా ఈ పోటీలను ముగించడంలో కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందనలుతెలియజేసారు. ఈపోటీలనుఈకార్యక్రమములోడిసిపిలుషేక్‌సలీమా, రాజమహేంద్రనాయక్, అంకిత్‌కుమార్, అదనపు డిసిపిలురవి, సురేష్‌కుమార్, ప్రభాకర్‌రావు, బోనాల కిషన్, వరంగల్ ఏ.ఎస్పీ శుభంతో పాటు ఏసిపిలు, ఆర్.ఐలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# మురికి నీరు నిల్వ ఉండకుండా చూడండి

**- పంచాయితీ రాజ్ అధికారికి పిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త**

**మహాముత్తారం,జూలై 4. ప్రజాజ్యోతి:** యమన్ పల్లి చౌరస్తాలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద డ్రైనేజీ కాలువ లేక ఇండ్లల్లో నుండి వచ్చే మురికి నీరు మొత్తం రోడ్డుపైకి వచ్చి బురదమయంగా మారడంతో రాకపోకలకు కాస్త ఇబ్బందిగా మారితుంది. రోడ్డుపై నీరు నిల్వ ఉండడంతో క్రిమికీటకాలు చేరి వ్యాధులు రావడానికి ఆస్కారం ఉంది. దీని వలన ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని గమనించిన సామాజిక సేవ యూత్ అధ్యకుడు రత్నం లక్ష్మణ స్వామి శుక్రవారం జిల్లా పంచాయతీ రాజ్ అధికారులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. పిర్యాధుకు స్పందించిన పంచాయితీ రాజ్ అధికారి యామన్ పల్లి గ్రామ కార్యదర్శి ఇంతియాజ్ కు సమస్య పరిష్కరించాలని సూచించినట్లు వారు తెలిపారు.

# రైలు రోకో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**జాగృతి రాష్ట్ర నాయకుడు అమ్మ అశోక్,**



**శాయంపేట జూలై 4 ప్రజా జ్యోతి :** జూలై 17న రాష్ట్ర వ్యాప్తంగా రైల్ రోకో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాగృతి రాష్ట్ర నాయకుడు అమ్మ అశోక్ అన్నారు. జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత జాగృతి ఆధ్వర్యంలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి కేంద్రం పైన చేస్తున్న పోరు లో జాగృతి యువత నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినాకనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ జాగృతి యుపీఎఫ్ ఒత్తిడితో అసెంబ్లీలో ప్రభుత్వం మూడు బీసీ బిల్లులు పెట్టిందని తెలియజేశారు. ఇది తెలంగాణ జాగృతి విజయమని అన్నారు. రాజకీయ అవకాశాల్లో బీసీ మహిళల పరిస్థితి దారుణంగా ఉంది వారికి మహిళా రిజర్వేషన్లు బీసీలకు ఉపకోట ఉండాలని మరి కవితక్క ఏదైతే చేశారో దానికి జాగృతి యువత పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. రైలు రోకొని ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా ఉన్న పరిసర ప్రాంతాల్లో ఉన్న రైల్వే స్టేషన్ను సంబంధించి ప్రతి ఒక్క దగ్గర రాస్తారోకోలు పాల్గొని విజయవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు గుడికందుల శివ దురిశెట్టి రేవంత్, ఇసుగాల వంశీ, శ్రీకాంత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి లో మాజీ మంత్రి ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు




**హసన్ పర్తి, జులై -04(ప్రజాజ్యోతి):** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పుట్టిన రోజు వేడుకలు హసన్ పర్తి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ హసన్ పర్తి మండల అధ్యక్షులు డా.బండి రజినీ కుమార్, హన్మకొండ జిల్లా మాజీ ఆత్మ ఛైర్మన్ కందుకూరి చంద్రమోహన్ లు ఘణంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలు సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో 66 డివిజన్ నాయకులు బోడ యుగంధర్, 65డివిజన్ నాయకులు నద్దునూరి నాగరాజు, 66 డివిజన్ యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్, జన్ను కిషన్, వీసం కరుణాకర్ రెడ్డి, గరిగె మురళి, కృష్ణమూర్తి, పోతరాజు ప్రభాకర్, పప్పుల కుమార స్వామి, మేకల శోభన్ బాబు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు నడుం బిగించిన హసన్ పర్తి పోలీసులు

**-ఎస్ ఆర్ యూనివర్సిటీ లో ఆకస్మిక తనిఖీ**

**హసన్ పర్తి, జులై-04(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండలం అనంతసాగర్ పరిధిలో గల ఎస్ ఆర్ యూనివర్సిటీ లో హసన్ పర్తి పోలీసులు మరియు యాంటీ - డ్రగ్ టీమ్ సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది. తనిఖీల్లో భాగంగా బాలుర హాస్టల్ రూముల్లో, క్యాంటీన్ చుట్టుపక్కల ప్రదేశాల్లో, అదేవిధంగా పార్కింగ్ చుట్టుపక్కల ప్రదేశాల్లో ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి, డాగ్ స్క్వాడ్ సహాయంతో యూనివర్సిటీలో గల వివిధ ప్రదేశాలను, విద్యార్థులను తనిఖీలు చేయడం జరిగింది. ఇట్టి తనిఖీల్లో హసన్ పర్తి ఇన్స్పెక్టర్ చేరాలు, డ్రగ్ టీం ఇన్స్పెక్టర్ సతీష్ , ఎస్సై



దేవేందర్ ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలి



**శాయంపేట జులై 4 ప్రజా జ్యోతి :**
మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలో శుక్రవారం రోజున ముదిరాజ్ కులస్తుల కుల దైవమైన పెద్దమ్మ తల్లి కీ ప్రతి ఏటా జరుపుకునే బోనాల పండుగని ఆ గ్రామ పెద్దమనిషి అయిన మోరే సురేష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో పెద్ద ఎత్తున డప్పు సప్పులతో కోలాహలంగా పిల్ల పాపలతో పాల్గొని దేవతకు నైవేద్యాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతి సింగారం గ్రామంలో ముదిరాజ్ కుల దైవమైన పెద్దమ్మ తల్లి పండుగని ఘనంగా నిర్వహించుకున్నామన్నారు. ఈ పండుగ మన కుల ఆత్మగౌరవ పండగ అని అభివర్ణించారు. పెద్దమ్మ తల్లి ప్రజలందరినీ పాడిపంటలతో ఆయురారోగ్యాలను చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సంఘం కార్యదర్శి మోరే నరేష్,బోయిని శ్రీను. బోయిన వేణు,బోయిని రవి, లోకలబోయిన కుమారు,కూరాకుల రమేష్, నాగరాజు పాణి , రాజు,మోరె రమేష్, సారంగపాణి,రాము, అశోకు, రవి,రాజు, అక్షయ్, అనిల్, శ్రీనివాస్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలు, సహాయ వ్యవస్థలపై అవగాహన కలిగి ఉండాలి

**-మండల వైద్యాధికారి డాక్టర్ పి. స్వాతి**

**ఆత్మకూరు, జులై 04 (ప్రజాజ్యోతి)::**
మహిళా చట్టాలు, సహాయ వ్యవస్థలపై అవగాహన కలిగి ఉండాలని ఆత్మకూరు మండల వైద్యాధికారి డాక్టర్ పి. స్వాతి తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో మహిళా సహాయత కమిటీ సభ్యులకు సర్వోదయ సంస్థ ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమం లో ఆత్మకూరు మండల వైద్యాధికారి పి. స్వాతి ముఖ్యధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు వారి ఆరోగ్యం కుటుంబ పనులలో బిజీ గా ఉండి కాపాడుకోవటం లేదని మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. రక్తహీనత ప్రతి మహిళ కు వస్తుందని చిరు ధన్యమూల తో చేసిన పిండివంటలు తినాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలనీ మనం ఆరోగ్యాంగా ఉంటేనే మన కుటుంబం సంతోషంగా ఉంటుందని తెలిపారు. సంస్థ ఫీల్డ్ కోర్డినేటర్ చాపర్తి రవీందర్ మాట్లాడుతూ.. లింగ బేధంతో మహిళాలు, బాలికలు హింసకు గురి ఔచున్నారని



మహిళా రక్షణ చట్టాలు సహాయవ్యవస్థల గురించి మహిళా సహాయత కమిటీలకు శిక్షణలు ఇప్పించి గ్రామ స్థాయిలో మహిళా బాలికల సమస్యలను పరిష్కరించటం కోసం సర్వోదయ సంస్థ కృషి చేస్తుందని, 30 సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంత మహిళా రైతుల అభిరుద్ధి కి పనిచేస్తుదని వివరించారు. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల మహిళలు, సి ఏ ఉమా, శ్రీలక్ష్మి మహిళా సహాయత సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు నిరంతర ప్రక్రియగా ప్రజల్లో అవగాహన కల్పించాలి

**- ఆర్డీవో నారాయణ**

**ఆత్మకూరు, జులై 04 (ప్రజాజ్యోతి)::**
ఓటరు నమోదు నిరంతర ప్రక్రియగా ప్రజల్లో అవగాహన కల్పించాలి పరకాల ఆర్డీవో నారాయణ తెలిపారు. శుక్రవారం జాతీయ శిక్షణా కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ అధికారులతో ఎన్నికల విధులు, నిబంధనలపై పూర్తి స్థాయి అవగాహనతో



ఉండాలని శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఆత్మకూర్, దామెర మండలాల బూత్ లెవల్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సహాయ ఎన్నికల అధికారి మరియు ఆత్మకూరు తహశీల్దార్ యన్. జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డీవో డాక్టర్. కె. నారాయణ మాట్లాడుతూ.. ఓటరు నమోదు, తొలగింపులు, బదిలీ, మార్పులు, చేర్పులకు సంబంధించి వినియోగించే ఫారాలపై వాటిని మాస్టర్ ట్రేనర్ల ద్వారా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగాతొలగింపుల విషయంలోఅప్రమత్తంగా వ్యవహరించాలని,ఓటరు నమోదు ప్రక్రియ నిరంతర ప్రక్రియ అన్న విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. 18 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునే విదంగా బిఎల్ ఓ లు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ (ఎన్నికలు) సూర్య ప్రకాష్, సీనియర్ అసిస్టెంట్ (ఎన్నికలు) ఛత్రయ్య, మరియు ఆత్మకూర్, దామెర మండలాల డిప్యూటీ తహశీల్దార్లు భాస్కరమూర్తి, యూసుఫ్ ఖురేషి, సూపర్ వైజర్లు మరియు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిదాన్.

**రాజేందర్ పాల్ గౌతమ్ కు గజమలతో సత్కారం.**

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్.**

**ఎల్కతుర్తి జులై 4 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన



కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్ మాట్లాడుతూ. శుక్రవారం రోజున జై బాపు జై భీమ్ జై సంవిదాన్ గ్రామ మండల డివిజన్ జిల్లా స్థాయి నేతలతో ఎల్బీనగర్ స్టేడియం లోని బహిరంగ సభకు విచ్చేసిన ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు రాజేందర్ పాల్ గౌతమ్ ను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు నగారి ప్రీతం ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో గజమాలతో స్వాగతం తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నందిపాక భాస్కర్, సుమన్, కొలువురు రమేష్, కిరణ్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.

# ఖర్గే సభకు కాంగ్రెస్ దండు



**శాయంపేట జూలై 4 ప్రజా జ్యోతి :**
రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ సభకు మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మండల, గ్రామ ముఖ్య నాయకులు తరలి వెళ్లారు. ఈ మేరకు బుచ్చిరెడ్డి పార్టీ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలను తీసుకెళ్లి, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడం కోసం వారికి దిశా నిర్దేశం చేయనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిదం రవి, వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్, హింగే భాస్కర్, శానం కుమారస్వామి, లడే రాజ్ కుమార్, మిట్టపల్లి సతీష్, మారపల్లి వరదరాజు, మసికే కుమార్, మామిడిపల్లి సాంబయ్య, మాడిశెట్టి చిరంజీవి, సుధాకర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ విద్యపై అధికారుల నిర్లక్ష్యం

**- ఉపాధ్యాయులు లేక విద్యకు దూరమవుతున్న విద్యార్థులు**

**- కలిపాక పాఠశాలలో వెంటనే ఉపాధ్యాయులను నియమించాలి**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్**

**వెంకటాపురం,జులై 4 (ప్రజాజ్యోతి) :** ఏజెన్సీలోని పాఠశాలల్లో



ఉపాధ్యాయుల లేక ఆదివాసి విద్యార్థులకు విద్య దూరమవుతుందని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షులు సోడి అశోక్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ఇలా...ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కలిపాక పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభమై రోజులు గడుస్తున్నా ఆ పాఠశాలలో ఇంతవరకు ఉపాధ్యాయులు లేరని అన్నారు.గతంలో ఇదే పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడంతో ఆలుబాక కేంద్రంగా జాతీయ రహదారిపై రాస్తారోకో చేసి ఉపాధ్యాయులను నియమించే వరకు పోరాటం చేశామని గుర్తు చేశారు.ఈ విద్యా సంవత్సరంలో కూడా కలిపాక పాఠశాలలో ఉపాధ్యాయులు లేని పరిస్థితి నెలకొందని అన్నారు.విద్యాశాఖ అధికారులు స్పందించి వెంటనే ఉపాధ్యాయులను నియమించకపోతే పాఠశాల విద్యార్థులు,వారి తల్లిదండ్రులతో కలిసి పాఠశాల నుండి ఏటూరు నాగారం ఐటిడిఏ వరకు పాదయాత్రతో వచ్చి ఐటిడి అని ముట్టడిస్తామని తెలిపారు.ఉపాధ్యాయులను నియమించే వరకు పోరాటం ఆపవమని అవసరమైతే ఉధృతం చేస్తామని తెలియజేశారు.

# నేడే పూరీ జగన్నాథుని రథయాత్ర

**గార్ల,జూలై 4(ప్రజా జ్యోతి):**
గార్ల మండల కేంద్రం లో ప్రపంచ ప్రసిద్ధికెక్కిన పూరీ జగన్నాథుని రథయాత్ర గార్ల లో 5 వ తేదిన గార్లలో ఘనంగా నిర్వహించనున్నారు.కోదండరామ స్వామి ఆలయం పుట్టకోట బజార్ నుండి మధ్యాహ్నం 12:21 రథయాత్ర ప్రారంభం అవుతుంది.ఎంతో విశిష్టత కలిగిన రథయాత్రను గత సంవత్సరం కూడా గార్ల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పూరీ జగన్నాధుని రథయాత్ర చారిత్రక నేపథ్యం ప్రపంచ ప్రసిద్ధికెక్కిన పూరీ జగన్నాథుని రథయాత్ర ను కన్నులారా వీక్షించడానికి లక్షలాదిమంది భక్తులు వేచిచూస్తారు. జగన్నాథుడి రూపంలో ఉన్న కృష్ణుడి రథంతోపాటు ఆయన అన్న బలరాముడు, వారి చెల్లి సుభద్ర రథాలలో కొలువై భక్తులకు దర్శనమిస్తారు.లక్షలాది భక్తులు వెంటరాగా ఈ రథాలు జగన్నాథుడి భారీ ఆలయ ప్రాంగణం నుంచి అక్కడికి రెండున్నర కిలోమీటర్ల దూరంలోని గుండిచా మందిరానికి రథాలపై తరలివెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో జగన్నాథ ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఆయల పరిసరాలన్నీ భక్తులతో నిండిపోతాయి. ఈ వేడుకలో 12 లక్షల మందికిపైగా భక్తులు పాల్గొంటారని అంచనావేసి అధికారులు, దానికి తగినట్లుగా ఏర్పాట్లు చేశారు. 12 రోజుల పాటు కొనసాగనున్న ఈ వేడుకకు దేవస్థానం వారు దాదాపు రెండు నెలల ముందు నుంచే ఈ యాత్రకు ఏర్పాట్లు చేస్తారు.సాధారణంగా హిందూ ఆలయాల్లో ఉత్సవ మూర్తులను ఊరేగిస్తారు. కానీ, దీనిక భిన్నంగా పూరీలో మూల విరాట్టునే గర్భగుడి నుంచి తీసుకొస్తారు. అంతేకాదు, ఏటా కొత్త రథాలను తయారు చేస్తారు అంతేకాదు,రాజు బంగారు చీపురుతో ఊడ్చి రథయాత్రను ప్రారంభిస్తారు. లక్షలాది మంది భక్తులు రథాన్ని లాగుతారు. జగన్నాథుడు, బలభద్రుడు, తమ సోదరి సుభద్ర దేవిలతో కలిసి పెంచిన తల్లి గుండిచా ఆలయానికి ఊరేగింపుగా చేరుకుని.. అక్కడ వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకుంటారు. ఆ తర్వాత తిరిగి ఆలయానికి వస్తారు. ఈ యాత్రను చూడటం ఒక అదృష్టంగా భావిస్తారు.పూరీ జగన్నాథ ఆలయం నుంచి గుండిచా మందిరం



రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఒకరోజు యాత్ర తర్వాత మూడు మూర్తులూ ఏడు రోజులపాటు గుండిచా ఆలయంలో విడిది చేస్తారు. తొమ్మిదో రోజున తిరిగి ప్రధాన ఆలయానికి వస్తారు. అలాంటి విశిష్టత కలిగిన రథయాత్రను గార్ల మండలం లో గత ఏడాది ఘనంగా నిర్వహించారు.ఈ సారి కూడా రథయాత్ర కు ఒక నెల ముందు నుండే సన్నాహాలు మొదలుపెట్టారు.గార్ల లో రేపు అనగా జులై 5వ తారీఖు శనివారం రోజున పూరీ జగన్నాథ్ స్వామి రథయాత్ర శ్రీ కోదండరామ స్వామి ఆలయం పుట్టకోట బజార్ నుండి మధ్యాహ్నం 12:21 రథయాత్ర ప్రారంభం అవుతుంది. రథయాత్ర అనంతరం శ్రీ శ్రీ శ్రీ పూరీ జగన్నాథ్ స్వామి శ్రీ బలభద్ర స్వామి శ్రీ సుభద్ర మాయి దివ్య దర్శనం మహామంగళహారతి అనంతరం రథయాత్ర కార్యక్రమానికి విచ్చేసిన సమస్తభక్త కోటికి అన్నప్రసాదం వితరణ.
కావున సమస్తభక్త కోటి ఈ రథయాత్ర కార్యక్రమంలో పాల్గొనివిజయవంతం చేయాలని శ్రీ శీలం శెట్టి.రాంభద్రయ్య గారు పిలుపు ఇచ్చారు.గార్ల మండలంలో గల ప్రజలు అందరూ ఎంతో విశిష్టత కలిగిన పూరీ జగన్నాథ్ స్వామి రథయాత్ర పాల్గొనాలని జగమంతా పరిపాలించే జగన్నాథుడి కటాక్షం పొందలనిఒబిలిశెట్టి విజయ లక్ష్మీ కోరారు.ఈ కార్యక్రమంలో వి. శ్రీనివాసు,బి.శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్,రాజు,కమల్,అనిల్, ఉపెందర్ రెడ్డి, రాకేష్, మణికంఠ, కట్టా రమేష్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఉషా దయాకర్ రావు

**రాయపర్తి జూలై 4 ప్రజా జ్యోతి:**మండలంలోని కొండూరు గ్రామంలో బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ళపల్లి.శ్రీనివాస్ రావు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించడంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం విషయం తెలుసుకున్న దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు శుక్రవారం వారి ఇంటికి వెల్లి పార్థివ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి పూస మధు మండల గ్రామ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి

**కొత్తగూడ జులై 4(ప్రజాజ్యోతి:**కొత్తగూడ మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి ఘనంగా మండల కేంద్రం లో నిర్వహించిన గొల్ల కురుమ నాయకులు.దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలతో అలంకరించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం యాదవ సంఘం మండల అధ్యక్షుడు ననుబోతుల లింగన్న యాదవ్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించాడు. అతను 1946-48 మధ్యకాలంలో నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అమరుడయ్యాడు. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో అతను తొలి అమరుడిగా నిలిచాడు. అతని మరణం తెలంగాణ సాయుధ పోరాటానికి ఒక ప్రేరణగా నిలిచింది ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేణు యాదవ్ తుపాకుల పరుశురాం. గజ్జి కొమురెల్లి. వేణు. వెల్డింగ్ కృష్ణ, లెంకలపల్లి శ్రీను, చెవ్వా కొమురయ్య, బండి మల్లేష్, చిలకల అశోక్, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు భూపతి తిరుపతి మండల అధికార ప్రతినిధి నెహ్రూ . జిమ్మిడి శ్రీనివాస్, బొల్లు రవి, గద్ద అశోక్, బొల్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడికి న్యాయం

**-కొయ్యడ శ్రీనివాస్**



**పరకాల,జూలై 04, (ప్రజా జ్యోతి):**
పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు చలో ఎల్బీ స్టేడియం హైదరాబాద్ మల్లికార్జున్ ఖర్గే బహిరంగ సభకు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంది. అదేవిధంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే దేశంలో ఎక్కడలేని విధంగా గ్రామస్థాయి అధ్యక్షులతో సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి సంక్షేమ పథకాలు తీసుకెళ్లే విధంగా మరియు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడ్డ కార్యకర్తలకు తప్పకుండా అవకాశాలు కల్పించాలని బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బహిరంగ సభ ద్వారా ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే సంక్షేమ పథకాలు గ్రామస్థాయి వాటి స్థాయి అందే విధంగా ప్రజలకు చేరవేసే విధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుకూరి రాజేశ్వరరావు, సమన్వయ సమితి కమిటీ సభ్యులు ఒంటెరు రామ్మూర్తి, ఎండి రంజాన్ అలీ, మడికొండ సంపత్, రాఘవరెడ్డి, వెంకటస్వామి, బుర్ర రాజమొగిలి, నలేల అనిల్, రఘుపతి గౌడ్, శ్రీశైలం గౌడ్, ఒంటేరు శ్రావణి కుమార్, మంద నాగరాజు, బొమ్మగంటి చంద్రమౌళి ,లక్కం శంకర్, బొచ్చు బాబు, గొట్టి రమేష్, జితేందర్,యాకుబూ పాషా, కిషోర్ ,రవి సీను, రవి కుమార్ తదిరులు పాల్గొన్నారు.




## అంగన్వాడి కేంద్రాలలో అక్షరాభ్యాస కార్యక్రమం



**చిన్నగూడూరు జులై 4 (ప్రజా జ్యోతి):**
ప్రతినెల మొదటి మరియు చివరి శుక్రవారం లో నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా సిడిపిఓ ఎల్లమ్మ మరియు సూపర్వైజరు శ్రీలత ల ఆదేశాల మేరకు చిన్న గూడూరు సెక్టార్ మరిపెడ ప్రాజెక్టు కు సంబంధించి సి బి ఈ ఈవెంట్ లో భాగంగా చిన్నగూడూరు మండలం జయ్యారం గ్రామంలో శుక్రవారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో జయారం గ్రామానికి సంబంధించి నాలుగు అంగన్వాడి సెంటర్ల టీచర్లు వెంకటరత్నం, ఎల్లమ్మ, స్వరూప ల యొక్క అంగన్వాడి సెంటర్లను సమిష్టిగా చేసి పిల్లలకు అక్షరాభ్యాసం చేపించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ చిన్నపిల్లల అందరిని కూడా గ్రామ ప్రజలు తల్లులు అందరూ కూడా పిల్లలకు పౌష్టిక ఆహార లోపం లేకుండా ఉండటానికి మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని తల్లులకు కోరడం జరిగింది. తర్వాత ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ కూడా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు మదర్స్ కమిటీ సభ్యులు, ప్రి స్కూల్ పిల్లల తల్లులు,గర్భిణీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ ఏరియా భూ వివాదాల్లో ఆదివాసీలపై కేసులు పెట్టకండి

**- ఎస్సై తిరుపతి రావుకు వినతిపత్రం అందించిన ఏఎన్ఎస్ నాయకులు**

**- కోనేరు రంగారావు సిఫారసులను అమలు చేయాలి**






**వెంకటాపురం,జులై 04 (ప్రజాజ్యోతి) :** షెడ్యూల్ ఏరియాలోని భూ వివాదాల్లో ఆదివాసీలపైన పోలీస్ కేసులు పెట్టొద్దని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతి రావు ను తన కార్యాలయంలో కలిసి శుక్రవారం వినతి పత్రం అందజేశారు.కోనేరు రంగారావు సిఫారసుల ప్రకారం డీజీపి కార్యాలయం విడుదల చేసిన కాపీ కూడా మెమోరాండంకు జత చేయడం జరిగిందని నర్సింహా మూర్తి అన్నారు.షెడ్యూల్ ఏరియాలో 1/70,పేసా వంటి రాజ్యాంగ బద్ధమైన చట్టాలు అమల్లో ఉన్నాయని తెలిపారు.తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా పట్టాలు చేసుకొని కొంతమంది గిరిజనేతరులు అమాయకులు అయిన ఆదివాసీల భూములను కాజేయాలని ప్రయత్నిస్తున్నట్లు వివరించారు.గిరిజనేతరులు పట్టాలు కలిగి ఉన్నంత మాత్రాన వారికీ హక్కులు లభించవని,అవి చట్ట పరిధిలో ఉన్నాయా లేదా అనేది స్పెసల్ డిప్యూటీ కలెక్టర్ కోర్టు నిర్ణయిస్తుందని మెమోరాండం లో పేర్కొన్నట్లు తెలియజేసారు.రాజకీయ,ఆర్థిక బలం కలిగిన వలస గిరిజనేతరులు విద్యలేని అమాయక ఆదివాసీల పైన తప్పుడు కేసులు పెట్టి పోలీస్ లను సైతం తప్పు త్రోవ పట్టించాలని చూస్తున్నట్లు ఎస్సై కొప్పుల తిరుపతి రావు దృష్టికి తీసుకెళ్లారు.గిర్గ్లాని,కోనేరు రంగారావు రికమెండేషన్స్ ప్రకారం 8.70 వేల ఎకరాల గిరిజనుల సాగు భూమి అన్యాక్రాంతం అయినట్లు కమిషన్ నివేదిక ఇచ్చిందని అన్నారు.సివిల్ వివాదాల్లో ఆదివాసీల పైన ఎలాంటి కేసులు పెట్టరాదని ఎస్సై కొప్పుల తిరుతి రావుని కోరినట్టు తెలిపారు.భూ వివాదాలల్లో ట్రెస్ పాస్ కేసులు కూడా గిరిజనుల పైన పెట్టకూడదు అని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి.పి గౌతమ్ ఐఏఎస్ ప్రత్యేక సర్క్యులర్ జారీ చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్పీ కార్యాలయాలనికి పంపినట్టు తెలిపారు.ఏవైనా సివిల్ వివాదాలు వస్తే మండల మెజిస్ట్రేట్ దగ్గరకు వెళ్లాలని ప్రజలకు చూసించాలని నర్సింహా మూర్తి కోరారు.అనంతరం ఆయన వెంకటాపురం ప్రభుత్వ విశ్రాంతి భవనం ఆవరణలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ..అంకన్న గూడెం ఆదివాసీ రైతుల పైన ప్రతిసారి వలస గిరిజనేతరుడు తప్పుడు కేసులు పెట్టి వేడిస్తున్నాడని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఏనాడైనా పార,పలుగు పట్టి పని చేయని వలస గిరిజనేతరుడు పదుల సంఖ్యలో ప్రభుత్వ భూములను కాజేసినట్టు ఆదివాసీలు ఆరోపిస్తున్నారని అన్నారు.రెవిన్యూ అధికారులు చట్ట విరుద్ధంగా వలస గిరిజనేతరులకు పట్టాలు చేస్తూ ఉన్నారని మండిపడ్డారు.గిరిజన,గిరిజనేతరుల మధ్య ఉత్పన్నం అయ్యే భూ సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించాలని తహసీల్దార్ వేణుగోపాల్ ని కోరారు.ఈ కార్యక్రమం లో ఏఎన్ఎస్ జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్,అంకన్నగూడెం రైతులు మిడెం లక్ష్మయ్య,బొగ్గుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పురుషుల పొదుపు సమితి అధ్యక్షుని సన్మానించిన సంఘ అధ్యక్షులు



**భీమదేవరపల్లి, జూలై 4 (ప్రజా జ్యోతి):** గత 11 సంవత్సరాలుగా ఏకగ్రీవంగా ఎన్నికవుతున్న కొత్తకొండ పురుషుల సమితి అధ్యక్షుడు గాజుల సతీష్ ను కొత్తకొండ పురుషుల సంఘం అధ్యక్షులు చింత రమేష్, సంఘ డైరెక్టర్లు ఘనంగా సన్మానించారు. శుక్రవారం మండలంలోని కొత్తకొండ పురుషుల పొదుపు సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్తకొండ 2 సంఘం అధ్యక్షులు చింత రమేష్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా పురుషుల పొదుపు సంఘానికి సేవాలాందిస్తూ 11 సంవత్సరాలుగా పొదుపు సమితి అధ్యక్షునిగా సేవలందిస్తూ సంఘాలను బలోపేతం చేయడానికి గాజుల సతీష్ తన శాయశక్తుల కృషి చేస్తున్నాడని అన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఘనంగా శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు కంకల సదానందం, చిట్యాల శంకర్, జుర్రు భార్గవ్ గూటం రామచంద్రం, కంకల కుమార్, తదితరులతో పాటు ఘనకులు పాల్గొన్నారు.

# రోశయ్య ఆర్థిక సంస్కరణలు చిరస్మరణీయం

**తెలంగాణ రాష్ట్ర అవోపా కార్యదర్శి పెద్ది ఆంజనేయులు**





**పరకాల,జూలై 04, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కేరళ రాష్ట్ర గవర్నర్ గా పని చేసి ఇటీవలే పరమపదించిన కొణిజేటి రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా పరకాల అవోపా అధ్యక్షులు ఎల్లంకి బిక్షపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పెద్ది ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రోశయ్య ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏకైక వ్యక్తి అని తమ ఆర్థిక సంస్కరణల ద్వారా ప్రభుత్వాలు ఎలాంటి లోటు లేకుండా ప్రజలకు సుపరిపాలన అందించాయని వారి సేవలను కొనియాడారు .ఈ సందర్భంగా పరకాల రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ నాగబండి విద్యాసాగర్ మాట్లాడుతూ రోశయ్య స్థానం మరొకరితో భర్తీ చేయలేమని అన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సూర్యదేవర సదానందం, ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడు గందె వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ అధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, చిన్నాలగోనాథ్, దేవా సతీష్, ఎర్రం జగదీశ్వర్లు, కొడకండ్ల మనోహర్ వైశ్య ప్రతినిధులు హాజరైనారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మహాముత్తారం,జూలై 4. ప్రజాజ్యోతి:** యమన్‌పల్లి11కెవి ఫీడర్ పరిధిలోని నిమ్మగూడెం, యత్నారం,సింగంపల్లి గ్రామాలలో ఉన్న చెట్ల కొమ్మలు తొలగించుట మరియు మరమ్మత్తు పనుల దృష్ట్యా ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటలవరకువిద్యుత్అంతరాయంకలుగుతుందనివిద్యుత్అధికారులుతెలిపారు.వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ 15 గోల్డ్ మెడల్స్

**డ్యూటీ మీట్‌లో పతకాలను సాధించాలి.**

**వరంగల్ సి పి సన్ ప్రీత్ సింగ్**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూలై 04, (ప్రజా జ్యోతి):**జోనల్ డ్యూటీ మీట్‌లో ప్రతిభ కనబరచిన పోలీస్ అధికారులు జాతీయ స్థాయిలో సత్తా చాటాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. గత మూడు రోజుల నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహిస్తున్న భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ శుక్రవారం ఘనంగా ముగిసాయి. మూడురోజుల నిర్వహించిన ఈ డ్యూటీ మీట్‌లో జోనల్ పరిధిలో వరంగల్, ఖమ్మం పోలీస్ కమిషనరేట్లతో పాటు మహబుబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్,ప్రొఫెషన్ ఫోటో మరియు వీడియోగ్రాఫీల్లో విభాగాల్లో పోటీపడ్డారు. ఇందులో ప్రతిభ కనబరిచన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారుల చేతుల మీదుగా పతాకాలను అందజేసారు. ఇందులో వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగానికి 15 గోల్డ్ మెడల్స్ సహా మొత్తం31 పతకాలను సాధించారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం 19, మహబూబాబాద్ జిల్లాకు 17, ఖమ్మం 5పతకాలను సాధించారు. ఇందులో రాణించిన పోలీస్ అధికారులు త్వరలో వరంగల్ కమిషనరేట్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొంటారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఇలాంటి డ్యూటీ మీట్‌ల ద్వారా వృత్తి నైపుణ్యాన్ని సాధించవచ్చని, కఠోర సాధన చేస్తే కేవలం వృత్తి నైపుణ్యంతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ కబరచవచ్చని. జోనల్ స్థాయిలో కబరిచిన ప్రతిభనే రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. విజయవంతంగా ఈ పోటీలను ముగించడంలో కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందనలు తెలియజేసారు. ఈ పోటీలను ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్,అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్, ప్రభాకర్‌రావు, బోనాల కిషన్, వరంగల్ ఏ. ఎస్పీ శుభంతో పాటు ఏసిపిలు, ఆర్.ఐలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# డయల్ యువర్ కమిషనర్...

**-కమిషనర్ కె. సుష్మ**



**పరకాల,జూలై 04, (ప్రజా జ్యోతి)**పరకాల పురపాలక సంఘం మున్సిపల్ శాఖకు సంబంధించిన పలు సమస్యలు చరవాణి (7993361942) ద్వారా కమిషనర్ కు తెలియపరిచి అట్టి సమస్యలను పరిష్కరించుకొనుటకు, పట్టణ ప్రజలకు ఇక నుండి ప్రతి సోమవారం ఉదయం 11 నుండి 12 గంటల వరకు “దయల్ యువర్ కమీషనర్” కార్యక్రమము నిర్వహించబడును. పట్టణ ప్రజలు ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలిపి పరిష్కరించుకోగలరని తెలిపారు.

## యూనివర్సిటీ భూముల జోలికి వస్తే ఊరుకోం

### యూనివర్సిటీ పాలకమండలి దిష్టిబొమ్మ దహనం




**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూలై 04, (ప్రజా జ్యోతి):**కాకతీయ యూనివర్సిటీ భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ, బి ఆర్ ఎస్ వి, ఏఐఎఫ్డిఎస్, పిడిఎస్ యూ, ఎస్ ఎస్ యు, డీఎస్ ఏ, ఏఐడిఎస్ఓ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ లోని ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ దగ్గర నుంచి పరిపాలన భవనం వరకు యూనివర్సిటీ పాలక మండలి సభ్యుల దిష్టిబొమ్మతో శవయాత్ర ర్యాలీ నిర్వహించి అనంతరం పరిపాలన భవనం ముందు దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ బిఆర్ఎస్వి కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగర్జున పి డి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్ స్వారో స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ డీఎస్సీఎ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్ కుమార్ గణేష్ ఏ డి ఎస్ ఓ రాజేష్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు కట్టేందుకు యూనివర్సిటీ భూములను 15 ఎకరాలను స్థానిక ఎమ్మెల్యే కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ మరియు పాలకమండలీ సభ్యులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని కాకతీయ యూనివర్సిటీలో 15 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ స్కూలు కట్టేందుకు ఆమోదం తెలుపుకున్నారన్నారని, ఎవరిని అడిగి వారు ఇలాంటి సమావేశాలను ఏర్పాటు చేసుకొని ఆమోదం తెలుపుకున్నారని మేము అడుగుతున్నామన్నారు. గతంలో యూనివర్సిటీ భూములను కొంతమంది దుండగులు కబ్జా చేసిన కూడా ఇప్పటివరకు వారి పైన ఎలాంటి చర్యలను తీసుకోలేదన్నారు. ఈ కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్నటువంటి సిఆర్పిఎఫ్ డిపార్ట్మెంట్ వారు కూడా తొమ్మిది ,పది ఎకరాలను ఆక్రమించి వాడుకుంటున్నారన్నారు. మళ్లీ ఇప్పుడు కొత్తగా యూనివర్సిటీలో 15 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు కట్టేందుకు పన్నాగం పన్నుతున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మరియు పాలక మండల సభ్యులు కాకతీయ యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ స్కూలు కట్టేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. మేము పూర్తిగా మీరు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం అని అన్నారు. మీరు ఇలానే ఎక పక్షంగా ఉంటే యూనివర్సిటీలో పెద్ద ఎత్తున విద్యార్థులు ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ , ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు చెన్నూరి సాయికుమార్, బిరెడ్డి జస్వంత్, వివిధ సంఘాల నాయకులు గణేష్, సావిత్రి, పవన్ కుమార్, సందీప్, అజయ్, ప్రదీప్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జనగాం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ని పరామర్శించిన రఘునాథపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు



**రఘునాథపల్లి, జూలై 4 ( ప్రజాజ్యోతి):**హైదరాబాద్‌లోని మొయినాబాద్‌లో ఇటీవల శస్త్రచికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న జనగాం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వై కుమార్ గౌడ్, జనగామ జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్,మండల నాయకులు చింతల బాలకృష్ణ, యెడ్ల బాలరాజు ,ఆంజనేయులు తదితరులు పాలుగోన్నారు.

# దమ్ముంటే కాస్కో.. సికావత్తు పట్టుకుంటే వదిలేస్తే ఇసుక దందా

- పుష్ప సినిమా తరహాలో ఇసుక దందా కొనసాగిస్తున్న అక్రమార్కులు.. - గోపాలుడి ఫ్లూట్ వాయిస్ కు నిమగ్ధులైన అధికారులు, రాజకీయ నాయకులు..
- పట్టించుకునే వారే లేరా..? రాజకీయ నాయకుల అండదండలతో దందా.! - ఒక్కో ట్రాక్టర్ కు రెండు వేలు నెలవారీ మాములు...
- చూసి చూడనట్టు ప్రభుత్వ అధికారులు... వారి కనుసన్నుల్లోనే అంత.. - "గోపాలుడి" చేతిలో అందరూ కీలుబొమ్మళ్ళే...
- అందరు కలిసి విలేకరులపై విశ్వ ప్రతాపమా...? - ఎవరున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదు...అంటున్న పర్వతగిరి ప్రెస్ క్లబ్...
- సీఎంఓ అధికారుల దృష్టికి పర్వతగిరి ఇసుక దందా వ్యవహారం...



**పర్వతగిరి, జులై 04 (ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో ఇసుక అక్రమ రవాణా నడుస్తుందని ప్రభుత్వ అధికారులకు నియోజకవర్గ రాజకీయ నేతలకు సమాచారం ఇచ్చిన వెంటనే రోల్లకల్ గ్రామంలోని గ్రామపంచాయతీ వెనుకాల ఉన్న ఇసుక నిలువలను రాత్రికి రాత్రే 200 ట్రిప్పులను పుష్ప సినిమా తరహాలో మాయం చేసిన సంఘటన అధికారులు రాజకీయ నేతలు ఆ గోపాలుడికి ఎంత సహకరిస్తున్నారనేది దానికి నిలువుట్టద్దమని అర్థమవుతుంది. అధికారులకు ప్రజాప్రతినిధులకు సమాచారం ఇచ్చి అక్రమ ఇసుక ర్యాంపులపై చర్యలు తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు లబ్ధి చేకూరాలని ఇచ్చిన సమాచారాన్ని బూడిదలో పోసిన పన్నీరుల చేశారని సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు ఇసుకను నిలువలు చేసిన స్థలానికి వెళ్ళగా రాజకీయ నాయకులు ప్రోత్బలం చేశారని అందుకే వెనుతిరిగి రావాల్సి వచ్చిందని మండల అధికారులు బాహటంగానే చెప్పడం విడ్డురం. సమాచారం ఇచ్చిన విలేకరులను బాధ్యులుగా చేస్తూ వారి మీదనే ఫిర్యాదు చేయించి వారిని బెదిరిస్తూ కోందరు కాంగ్రెస్ నేతలు సెటిల్మెంట్ దందాలకు తెలిపారని అపవాదును మూట కట్టుకుంటున్నారు.



**ప్రభుత్వ అధికారులు అధికార పార్టీ నాయకుల సపోర్ట్ తో**

మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు అధికారులు ఇసుక దందాలో పాలుపంచుకున్నారని, ట్రాక్టర్ యజమానుల నుండి నెలవారీ వసుల్లు తీసుకుంటున్నారని స్థానికులతో పాటు ట్రాక్టర్ యజమానులు అంటున్నారు. మండల నేతలకు మరియు అధికారులకు ఇసుక అక్రమ దారులకు వత్తాసు పలుకుతూ అ అక్రమ దందాలు అయిన మొరం,ఇసుక వ్యాపారులకు అండగా ఉంటూ ఇందిరమ్మ ఇండ్ల పేర్లు చెప్పి కాలం వేళ్లదీస్తున్నారనేది స్థానిక చర్చ.

**లబ్ధిదారులపై భారం**

ప్రభుత్వ ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం ద్వారా ప్రతి ఇంటికి 24 క్యూబిక్ మీటర్ల ఇసుకను అందిస్తారు. అయితే, లబ్ధిదారులు ఇసుక కోసం అధిక ధరలకు చెల్లించాల్సి వస్తోంది, కొన్ని గ్రామాలు ఇసుకను ట్రిప్పుకు రూ. 5,500 నుండి 6200 వరకు విక్రయిస్తున్నారు. దీనితో లబ్ధిదారులకు ఇసుక కొనుగోలు భారం అయిపోయింది.

**అక్రమదారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్**

అక్రమ ఇసుక దందాను అరికట్టడానికి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులకు కిలోమీటరుకు సరిపడా రవాణా ఛార్జీని నిర్ణయించాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు డిమాండ్‌చేస్తున్నారు. అక్రమంగా డంప్ చేసిన ఇసుకను స్వాధీనంచేసుకునినామమాత్రపు రుసుముతో ఇందిరమ్మ లబ్ధిదారులకు అందించాలని కూడా అధికారులను కోరుతున్నారు.

**స్థానిక ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలిః**

అక్రమ ఇసుక దందాను ఆపడానికి మరియు లబ్ధిదారులకు సరసమైన ధరకు ఇసుక లభించేలా అధికారులు చొరవ తీసుకోవాలని ఈ సమస్యను పరిష్కరించడానికి స్థానిక ఎమ్మెల్యే అక్రమార్కులపై చర్యలు తీసుకుని ప్రభుత్వపరంగా టోకెన్లు జారీ చేసి సక్రమమైన మార్గంలో ఇందిర ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక చేరేలా తదుపరి బాధ్యతలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని స్థానికులు అంటున్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూలై 04, (ప్రజా జ్యోతి):**
కాజీపేట తహసీల్దార్ కార్యాలయాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలోని రికార్డుల గది ని పరిశీలించారు. కార్యాలయంలోని అధికారులు, సిబ్బందిని గురించి అడిగి తెలుసుకున్నారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల గురించిన వివరాలను తహసీల్దార్ భావు సింగ్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్, సర్వేయర్, ఆర్ఐలతో రెవెన్యూ సంబంధిత అంశాలపై కలెక్టర్ మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి కొణిజెటి రోశయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేశారు. ఈ సందర్భంగా నాయబ్ తహసీల్దార్ ప్రణయ్ కుమార్, ఆర్ఐలు, కార్యాలయ ఉద్యోగులు ఉన్నారు.

### తెలంగాణ సాయుధ పోరాట యోధుడు

## దొడ్డి కొమరయ్యకు ఘన నివాళి

**- జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య**



**బయ్యారం,జులై 4. ప్రజాజ్యోతి**

బయ్యారం గాంధీ సెంటర్ లో తెలంగాణ అమరవీరుల స్తూపం దగ్గర తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చారిత్రక అవసరమని,నైజాం రజాకార్లు భూస్వాములకు వ్యతిరేకంగా భూమి సమస్యల పరిష్కారం కోసం ప్రజలందరూ ఆయుధాలు చేతబట్టి దళాలుగా ఏర్పడి తిరుగుబాటు చేశారన్నారు. వరంగల్ జిల్లా కడవెండి గ్రామంలో భూస్వామ్య దోపిడీ,కౌలు సమస్య,వెట్టిచాకిరి కి వ్యతిరేకంగా భారీ ఎత్తున జరిగిన ర్యాలీ సందర్భంగా భూస్వాములు ఆ ర్యాలీపై కాల్పులు జరుపగా దొడ్డి కొమరయ్య వీరమరణం చెందాడు. 1946ు1951 వరకు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో రజాకారులకు వ్యతిరేకంగా సాగిందని ఫలితంగా మూడు వేల గ్రామాల విముక్తి జరిగి10 లక్షల ఎకరాల భూమి నీ పేదలకు పంచారన్నారు. ఈ క్రమంలో అనేక ప్రాంతాలలో చాలామంది అమరత్వం పొందారన్నారు. బయ్యారం ప్రాంతంలో బండ్లకుంట గ్రామంలో రజాకారులు,భారత సైన్యం కలిసి దామినేని వెంకటేశ్వరరావు,కంచర బుచ్చిమల్లు,కంబాల చంద్రయ్య,అనేక మందిని కాల్చి చంపారని వారి అమరత్వం వృధా కాదని ఈ నేపథ్యంలో తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరులను త్యాగాలను నెమరు వేసుకుంటూ జరిగేటటువంటి ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ రామగిరి బిక్షం,తుడుం వీరభద్రం ,ఏపూరి వీరభద్రం,నేతకాని రాకేష్,ఎస్కే యాకూబ్ పాషా,కొదుమూరి నాగేశ్వరరావు ,బి రెడ్డి సంఘయ్య, వీరబోయిన ఐలయ్య, పొన్నం రమేష్ మురళి,సోమవరపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య రాష్ట్రానికి గొప్ప సేవలు అందించారు

**- బయ్యారం తహశీల్దార్ నాగరాజు**

**బయ్యారం, , జులై 4. ప్రజాజ్యోతి**



ముఖ్యమంత్రి గా,రాష్ట్ర గవర్నర్ గా,ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలు అందించారని బయ్యారం మండల తహశీల్దార్ నాగరాజు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు,రెవిన్యూ సిబ్బంది రోశయ్య సేవల్ని స్మరించుకున్నారు.

# సామాజిక న్యాయ సమరభేరి సభలో పాల్గొన్న నాయకులు



**వర్ధన్నపేట జూలై 04,(ప్రజా జ్యోతి):**

ఈరోజు... హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం నందు లితెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జై బాపు. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ, బ్లాక్, మండల అధ్యక్షులు మరియు ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని నిర్మాణాత్మకంగా క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే గారు గ్రామ శాఖ అధ్యక్షులకు, బ్లాక్ అధ్యక్షులకు, మండల పార్టీ అధ్యక్షులకు మరియు ముఖ్య కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి **వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు** గారి ఆదేశానుసారం లివర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు నరుకుడు వెంకటయ్య,ఎఎంసి వైస్ చైర్మన్ సిరికొండ కృష్ణా రెడ్డి,వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ అధ్యక్షుడు అభిడి రాజ్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్, గోవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, బండౌత పురం మాజీ సర్పంచ్ మరుపట్ల అరుణ సాయి కుమార్,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా వైస్ చైర్మన్ ఇల్లందల భగవాన్ ,దివిటీ పెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు కూనూర్ సుధాకర్ గౌడ్,దుబ్బ ఎల్లయ్య లు, హాజరయ్యారు.

## గ్రామ, పట్టణ అధ్యక్ష సమ్మేళన సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు

**వర్ధన్నపేట జూలై 04(ప్రజా జ్యోతి):**



ఈరోజు హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళన సభ విజయవంతం చేయడంలో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి వందలాదిగా తరలివచ్చిన గ్రామ పట్టణ స్థాయి మరియు వివిధ అనుబంధ సంఘాల పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గ్రామస్థాయి నేతలతో సమావేశం ఏర్పాటు చేసి పాలన మరియు పార్టీ పరమైన కీలక అంశాలపై చర్చ చేసి తమ అమూల్యమైన సందేశంతో పార్టీ శ్రేణులలో నూతన ఉత్సాహాన్ని నింపిన %ూ×జజ% జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేకి,రాష్ట్ర పార్టీ నాయకత్వాన్ని ఏకతాటిపై నడిపిన రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి గడిచిన 18 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన ప్రగతిని,గతపాలనలో చేసిన తప్పిదాలను సూక్ష్మంగా గ్రామస్థాయి నేతలకు వివరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి మరియు మంత్రులకు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రైవేట్ పాఠశాలలో పేద విద్యార్థిని విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యను అందించాలి

**అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్**

**గణపురం ప్రజాజ్యోతి జూలై 04**

గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనం వద్ద ప్రైవేటు పాఠశాలల్లో విద్య హక్కు చట్టం ప్రకారం బడుగు బలహీన వర్గాల పేద పిల్లలకు 25% ఉచిత విద్యను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం లో పొందుపరిచిన ఆర్టికల్ 12 (1) సి విద్య హక్కు చట్టం ప్రకారం 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయసు గల పేద పిల్లలకు ఉచిత విద్య అందించాలని రాశారు కేంద్ర ప్రభుత్వం 2009 నుండి అమలులోకి తేవడం జరిగింది ఈ విద్య హక్కు చట్టాన్ని ప్రతి ప్రైవేటు పాఠశాల బడుగు బలహీన వర్గాల పేద పిల్లలకు ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో



అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు కట్ల శంకరయ్య దూడపాక దుర్గయ్య అంబేద్కర్ వాదులు ఇమ్మడి వెంకటేశ్వర్లు దూడపాక శ్రీనివాస్ మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి సైదుల్ గడ్డం సదయ్య చిలువేరు దయాకర్ ఊరడి మురళి రత్నం రామకృష్ణ శనిగరపు ఆనందం ఎండి లాలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి : ఆర్టిఓ శ్రీనివాస్ గౌడ్




**జనగామ (కొడకండ్ల) జూలై 04 (ప్రజాజ్యోతి) :**

రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలకు తావు లేకుండా వాహనాలను నడపాలని జిల్లా రవాణా శాఖ అధికారి జీవి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా రవాణా శాఖ అధికారి మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. ఫిట్‌నెస్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మండలం లోని పలు ప్రయివేట్ బస్సులు తనిఖీ చేసి ఓ ప్రయివేటు స్కూల్ బస్ కు సరైన సర్టిఫికెట్ లు లేకపోవడంతో సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.

# సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చి పాలేరుకు నీరు తరలించడం దుర్మార్గపు చర్య.

**-కాంగ్రెస్ ఆరు హామీలు,420 డ్రామాలు..!**

**-మాజీ శాసనసభ్యులు భానోత్ హరిప్రియ నాయక్**





**బయ్యారం, జూలై 4. ప్రజాజ్యోతి**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీతారామ ప్రాజెక్టుకు నుండి ఇల్లందు నియోజకవర్గానికి నీరు అందించేందుకు డిపిఆర్ తయారుచేసి 3200 కోట్లు నిధులు కేటాయించి ఉన్నామని దాన్ని పరిగణలోకి తీసుకోకుండా డిజైన్ మార్చి పాలేరుకు నీరు తరలించడంపై ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై మండిపడ్డారు.శు క్రవారం బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్ ఆద్వర్యంలో బయ్యారం బస్టాండ్ సెంటర్ నుండి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి తాహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందని గత బిఆర్ఎస్ పాలనలో మండలంలో 600 మందికి ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. వీరి పాలనలో నర్సా తండా,తీత్రి తండా గ్రామ ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అర్హులకు ఇవ్వలేదని అన్నారు. బయ్యారం పెద్ద చెరువు కు దుమ్ముగూడెం ప్రాజెక్టు నుండి నీరు తెస్తామని చోటామోటా నాయకులు ప్రగల్భాలు పలుకుతు న్నారని,ఉమ్మడి ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్టు మన కళ్ళ ముందు నుండి నీటిని తరలిస్తూ ఇల్లందు నియోజకవర్గాన్ని ఎడారిగా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, దీనిపై మాట్లాడవలసిన స్థానిక ఎమ్మెల్యే నోరు మెదపడం లేదని మండిపడ్డారు.మున్నేరు ప్రాజెక్టు డ్యాం కు 160 కోట్లు కేటాయించి నిర్మాణాలు చేయాలని మంత్రి పొంగులేటి నీటిని పాలేరుకు తరలించాలని చూస్తున్నారని, ఇక్కడ రైతులు ఏమైపోయినా పర్వాలేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన వారైనా దీనిపై నోరు మెదపడం లేదని,గత డీపిఆర్ కు నిధులు మంజూరు చేయాలని,లేనియెడల దశలవారీగా రైతుల మద్దతు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కాంగ్రెస్ నాయకులను నిద్రపోనివ్వమని అన్నారు. మండలంలో 2023 లో 9 కోట్ల నిధులతో పలు పనులకు మంత్రి శంకు స్థాపనలు చేస్తే,నేటి కాంగ్రెస్ చోటా,మోటా నాయకుల తప్పుడు మాటలు విని,మంత్రులు ఒకరి తరువాత ఒకరు అవే పనులకు శిలా ఫలకాలు ఆవిష్కరించడం జనం నవ్వు కుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలు క్షేత్ర స్థాయిలో అమలు కాలేదన్నారు,పంచాయతీ ల పాలన పడకేసిందని అన్నారు.రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం రెండు సార్లు రైతు బంధు ఎగ్గొట్టి మూడోసారి రైతుభరోసా వేశారని ఆరోపించారు.బూటకపు మాటలతో ప్రజలు విసిగిపోయారని రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలవడం ఎవరు ఆపలేరని అన్నారు.మండలంలోని ఏజెన్సీ గ్రామాలకు బస్ సౌకర్యం గురించి ఎమ్మెల్యే నోరు ఎందుకు మెదపడం లేదని అన్నారు.అనంతరం పలు సమస్యలపై మాజీ జెడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బింధు,మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తహశీల్దార్ నాగరాజు కు వినతిపత్రం అందించారు. అనంతరం గంధంపల్లి గ్రామంలో బిగ్ టీవి రిపోర్టర్ నర్సింహారావు పై ఈ మధ్య కాలంలో దాడి జరిగిన విషయం తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి,మనో ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసిలు,లక్ష్మణ్ నాయక్,మురళీకృష్ణ, ఐలయ్య,సంపత్ యాదవ్,భద్రయ్య,ఉదయ్,చంద్ర మౌళి, సింగారం శ్రీను, గంగుల సత్యనారాయణ,జెర్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయండి




**గణపురం ప్రజాజ్యోతి జూలై 04**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 5వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని గణపురం మండల కేంద్రంలో సిపిఐ నాయకులు వాల్ పోస్టర్లను(గోడ పత్రికలు) ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సోతుకు ప్రవీణ్ కుమార్,క్యాతరాజు సతీష్ లు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతు 99 వసంతాలను పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మహాసభలను ఈ నెల జులై 13 14వ తేదీన రేగొండ ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ లో లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ జిల్లా మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిలు గా హాజరవుతున్నారని తెలిపారు. మహాసభలో జిల్లా సమగ్ర అభివృద్ధికై చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన పెద్ద ఎత్తున చర్చ జరిపి తీర్మానాలు ప్రవేశపెట్టి ఆందోళన పోరాటాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. సిపిఐ 5వ జిల్లా మహాసభలను ప్రజలు, మేధావులు, కార్మికులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బెల్లం భాస్కర్, మండల సహాయ కార్యదర్శులు ఇంజన్ పెల్లి శంకర్,దొగ్గేలా సుధాకర్, గనగళ్ల జోగేశ్వరరావు, నేరెళ్ల జోసెఫ్, ఎండి అజ్మద్,సంతోష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సభకు జెండా ఊపి బస్సు

# ప్రారంభించిన రేపాక రాజేందర్




**గణపురం ప్రజాజ్యోతి జులై 04**

టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ పిలుపుమేరకు శుక్రవారం హైదరాబాదులో ఎల్బీ స్టేడియం లో నిర్వహించనున్న గ్రామ శాఖ అధ్యక్షుల సభకు గణపురం మండల కేంద్రం నుండి గ్రామ శాఖ అధ్యక్షులందరూ నాయకులు హైదరాబాదుకు బయలుదేరినారు ఈ కార్యక్రమంలో రేపాక రాజేందర్ అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు మాజీ జెడ్పిటిసిలు కోఆప్షన్,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు చోటిమియా మామిండ్ల మల్లికార్జున్ ఎల్లస్వామి రాజబాబు మల్లయ్య జంగిలి సుధాకర్ దూడపాక పున్నం ఒరుగంటి కృష్ణ తదితరులు తరలి వెళ్లారు.

## స్వర్గీయ కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయమైనవి

**- ఆర్జీ-3 జీఎం నరేంద్ర,సుధాకర్ రావు**

**రామగిరి, జూలై 5 (ప్రజాజ్యోతి) :**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య సేవలు మరువలేనివని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. శుక్రవారం జీఎం కార్యాలయంలో జరిగిన రోశయ్య 92వ జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "రోశయ్య 16 సార్లు ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెట్టిన అరుదైన ఘనత కలిగి ఉన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో అంతా సూటిగా, వివాదాల నుంచి దూరంగా కొనసాగించిన సమర్ధవంతుడై, ముఖ్యమంత్రి, గవర్నర్ హోదాల్లో ప్రజలకు మేలు చేసిన నాయకుడు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, గ్రంధి శ్రీనివాస్, వై.వి. శేఖర్ బాబు, బండి సత్యనారాయణ, భాను ప్రసాద్ రావు, రాజేంద్ర కుమార్, బి. సుదర్శనం, జనార్ధనరెడ్డి, కె. ఐలయ్య, షబిరుద్దీన్ తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై -04:**

మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి , కొణిజేటి రోశయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దొడ్డి కొమురయ్య, కొణిజేటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా హోమ్ మినిస్టర్ వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రి గా కొంత కాలం సేవలు అందించారని , అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు.